- ☆ విప్లవ ప్రతీఘాతుక ‘సమాధాన్’ దాడిని సాహసోపేతంగా తిప్పికొట్టండి! శతృవును నిర్మూలిస్తూ ఆయుధాలను స్వాధీనం చేసుకోండి!
- ☆ శత్రువు ముందు లొంగుబాటు బానిసత్వంతో సమానం! మోసపూరిత శతృ లొంగుబాటు పాలసీలను తిప్పికొట్టండి!
- ☆ నష్టాలను నివారించుకుందాం, శతృదాడిని విఫలం చేద్దాం!
- ☆ పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనలను సంఘటితం చేయండి!
- ☆ విప్లవ ప్రజా ప్రభుత్వాల (ఆర్‌పీసీ)ను బలోపేతం చేయండి, విస్తరించండి.
- ☆ పీఎల్‌జీఏలో పెద్ద సంఖ్యలో యువతీ-యువకులను భర్తీ చేయండి!
- ☆ సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయండి!
- ☆ బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా సమైక్యమైన, బలమైన, సమరశీలమైన ఉద్యమాన్ని నిర్మించండి!
- ☆ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి!
- ☆ పీఎల్‌జీఏ వర్ధిల్లాలి!
- ☆ సీపీఐ (మావోయిస్టు) వర్ధిల్లాలి!
- ☆ నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి!

విప్లవాభినందనలతో,
సెంట్రల్ మిలిటరి కమిషన్,
సీ.పీ.ఐ. (మావోయిస్టు)

3-10-2019

సందేశం

# దేశవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయండి! ప్రజా పునాదిని పెంచుకుంటూ, పార్టీనీ, పీఎల్‌జీఏనూ పటిష్టపరచుకుంటూ గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేయండి! భారత విప్లవోద్యమ నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతీఘాతుక ‘సమాధాన్’ వ్యూహాత్మక దాడిని ఆత్మరక్షణా యుద్ధం ద్వారా తిప్పికొట్టండి!

*పీఎల్‌జీఏ 19వ వార్షికోత్సవాన్ని డిసెంబర్ 2 నుండి 8 వరకు విప్లవోత్సాహంతో, విప్లవ పట్టుదలతో జరపండి!*
*పీఎల్‌జీఏ 19వ వార్షికోత్సవం సందర్భంగా యావత్తు పార్టీ కమిటీలకు, సభ్యులకు, పీఎల్‌జీఏ కమాండ్లకు, కమాండర్లకు, పోరాట యోధులకు, ప్రజా మిలీషియా బలగాలకు, విప్లవ ప్రజా ప్రభుత్వాల, ప్రజా సంఘాల నాయకులకు, కార్యకర్తలకు సెంట్రల్ మిలిటరి కమిషన్ (సీఎమ్‌సీ), సీపీఐ (మావోయిస్టు) పిలుపు!*

**సెంట్రల్ మిలిటరి కమిషన్**
**సీపీఐ (మావోయిస్టు)**

చట్టం 2019ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. దీంతో అటవి ప్రాంతాల్లోని ఆదివాసీ, గైరాదివాసీ ప్రజల మనుగడే ప్రశ్నార్థకంగా మారింది.

దేశంలో సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాల దోపిడి, పీడనలను సుస్థిరం చేయడమే బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు రాజ్య స్థాపన లక్ష్యం. దానికోసం ఒకవైపు పీడిత వర్గాలపై, పీడిత సాంఘిక సముదాయాలపై, పీడిత జాతులపై ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో దాడులు చేస్తూనే మరోవైపు ఆ సెక్షన్లను ఉద్ధరిస్తామంటూ హిందూ ఫాసిస్టులు కార్పోరేట్ మీడియాను ఉపయోగించుకుని ప్రజల్ని నమ్మించగలుగుతున్నారు. అందుకోసం నిరంతరం కుహనా జాతీయవాదాన్ని, కుహనా దేశభక్తిని రెచ్చగొడుతున్నారు, పాకిస్తాన్ నుండి దేశానికి ప్రమాదముందని, ఉగ్రవాదుల, వేర్పాటువాదుల నుండి దేశ భద్రతకు ప్రమాదముందని, మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులని ప్రజలను మోసగిస్తున్నారు. ప్రపంచంలో, దేశంలో ఆర్థిక సంక్షోభానికీ, ప్రజల కష్టాలు కడగండ్లకు గల కారణాలను ప్రజలు తెలుసుకోకుండా పోరాడకుండా, విప్లవం చేయకుండా ప్రజల్ని జాతీయోన్మాదానికి బలిచేసే భారీ పథకంలో భాగమే హిందూ ఫాసిస్టుల ఈ ప్రచార ఉద్దేశ్యం. బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టుల కుట్రల్ని విప్పిజెప్పి ప్రజలను వర్గపోరాటంలో సమీకరించడానికి మనం దీర్ఘకాలిక, తక్షణ పథకాలతో సిద్ధం కావాలి. అందుకోసం ఒకవైపు బ్రాహ్మణీయ హిందు ఫాసిజానికి వ్యతిరేకంగా భావజాల, రాజకీయ రంగాల్లో పోరాడుతూనే పీడిత ప్రజలపై దాని ఫాసిస్టు దాడుల్ని ప్రతిఘటించడంలో పీఎల్‌జీఏ అగ్రభాగాన నిలబడాలి.

దేశంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య దోపిడి, పీడనలను నిర్మూలించి నూతన ప్రజాస్వామిక భారతాన్ని నిర్మించడం కోసం, దేశాన్ని హిందూ ఫాసిస్టుల నుండి కాపాడడం కోసం విస్తృతంగా కదలాలని, సమైక్యం-సంఘటితం కావాలని, సమరశీలంగా పోరాడాలనీ పెద్దఎత్తున పీఎల్‌జీఏలోకి భర్తీ కావాల్సిందిగా సీఎమ్‌సీ దేశ ప్రజలకు పిలుపునిస్తోంది.

విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడిని ఓడించడానికి గత సంవత్సర కాలంగా మన వీర పీఎల్‌జీఏ సాధించిన గెరిల్లాయుద్ధ విజయాలను ప్రజల్లో, పార్టీ కాడర్లలో, పీఎల్‌జీఏ యోధుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలనీ, డిసెంబర్ నెలలో చేపట్టే రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలనీ పార్టీ కమిటీలకు, పీఎల్‌జీఏ కమాండ్లకు సీఎమ్‌సీ పిలుపునిస్తోంది.

అసంఘటితరంగం కోలుకోలేని దెబ్బతింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1991 నుండి అనుసరిస్తున్న ప్రపంచీకరణ విధానాల దుష్ఫలితాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ-వ్యవసాయ రంగం ధ్వంసమయి పోయింది. వీటికితోడు ప్రపంచ ఆర్థిక సంక్షోభపు ప్రభావం తోడై దేశంలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, అన్ని రకాల వస్తువుల కొనుగోల్లు తగ్గిపోయిన ఫలితంగా ఆటోరంగంలో మొదలైన ఉద్యోగుల తొలగింపులు అన్ని రంగాలకు విస్తరిస్తున్నాయని దీంతో ఉత్పాదక రంగం (మాన్యుఫాక్చరింగ్ రంగం)లో వృద్ధి తగ్గి దేశంలో ఆర్థికమాంద్యం తాండవిస్తోందని బూర్జువా ఆర్థికవేత్తలు సైతం విశ్లేషిస్తుంటే దేశంలో ఆర్థికమాంద్యం లేదని వృద్ధి మందగించడం (స్లో డౌన్) మాత్రమే ఉందని మోదీ ప్రభుత్వం బుకాయిస్తోంది. నిజానికి అది నాలుగు విడతలుగా ఉద్దీపన పథకాలను ప్రకటించినప్పటికీ దాని నుండి బయటపడే మార్గం కనపడడం లేదు.

మోదీ ప్రభుత్వం మున్నెన్నడూ లేనిస్థాయిలో తన ప్రభుత్వ సైనిక-పారామిలటరి బలగాలను మోహరించి, కర్ఫ్యూ-నిషేదాజ్ఞలు విధించి వేలాది మందిని జైళ్లలో కుక్కి, జమ్ము-కశ్మీర్ రాష్ట్రాన్ని దిగ్బంధించి ఆగస్టు 5నాడు జమ్ము-కశ్మీర్‌కు ప్రత్యేక హెూదాను కల్పించే 370 ఆర్టికల్‌ను, 35ఎ ఆర్టికల్‌ను రద్దు చేసి కశ్మీర్ జాతి ప్రజలపై ఫాసిస్టు దాడి చేసి, ఈ పోరాటాన్ని అణచివేయడానికి పూనుకుంది. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్‌షిప్ (ఎన్ఆర్‌సీ) పేరుతో అసోంలో ఎపుడో-ఎన్నో తరాల ముందు వలస వచ్చిన లక్షలాది ముస్లిములను బంగాలీలను, రోహింగ్యాలను తీవ్ర అభద్రతా భావానికి ఎనలేని కష్టాలకు గురి చేస్తోంది. కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం, ఎన్ఆర్‌సీ పేరుతో దేశవ్యాప్తంగా ప్రజలను భయాందోళనలకు, అభద్రతకు గురి చేయడమే కాకుండా రానున్న రోజుల్లో దేశంలోని పీడిత జాతుల అస్థిత్వాన్ని రూపుమాపడానికి అన్ని జాతులపై హిందీ భాషను రుద్దడానికి సన్నద్ధమవుతోంది. అందులో భాగంగా కాలంచెల్లిన హిందుత్వ ఫాసిస్టు దృక్పథంతో నిండిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రూపొందించారు.

ఈ సంవత్సరం ఫిబ్రవరిలో వన్య ప్రాణుల సంరక్షణ పేరుతో అడవిలో మూడు తరాల నుండి నివాసం ఉంటున్నట్టు నిరూపించుకోలేని ఆదివాసులను అడవుల నుండి బేదఖల్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. దీంతో దేశంలోని 16 రాష్ట్రాల్లోని 11 లక్షల ఆదివాసులకు జీవన్మరణ సమస్య ఎదురయ్యింది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆదివాసులు పోరాడడంతో సుప్రీంకోర్టు ఆ ఉత్తర్వును తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే సుప్రీంకోర్టు తీర్పును మించి దేశంలోని అడవి ప్రాంతాల్లో నివాసముంటున్న 11కోట్లకు పైగా ఆదివాసులతోపాటు తరతరాలుగా అడవిలో నివాసముంటున్న ఆదివాసేతర ప్రజా సముదాయాల్ని అడవి నుండి తరిమివేసి, అడవుల్ని దేశీ, విదేశీ కార్పోరేట్ కంపెనీలకు, దళారీ నిరంకుశ ప్రభుత్వ సంస్థలకు, మిలటరీ-పారామిలటరీ బలగాలకు అప్పగించడానికి నూతన అటవీ ముసాయిదా సవరణ



## దేశవ్యాప్తంగా సామ్రాజ్యవాద వ్యతిరేక,
## దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వ్యతిరేక,
## భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయండి!
## ప్రజా పునాదిని పెంచుకుంటూ, పార్టీనీ, పీఎల్‌జీఏనూ
## పటిష్టపరచుకుంటూ గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేయండి!
## భారత విప్లవోద్యమ నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న
## విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' వ్యూహాత్మక దాడిని
## ఆత్మరక్షణా యుద్ధం ద్వారా తిప్పికొట్టండి!

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

డిసెంబర్ 2, భారత విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు. మన పార్టీ సంస్థాపకులు, ఉపాధ్యాయులు, భారత విప్లవోద్యమ నిర్మాతలు, అమరులు కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హయ్ చటర్జీల దిశా నిర్దేశంలో, అమరులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీల స్మృతిలో, వేలాది అమరుల కలలను సాకారం చేయడానికి 2 డిసెంబర్, 2000నాడు పీఎల్‌జీఏ నిర్మాణమయింది. సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య దోపిడి, పీడనల నుండి మన దేశాన్ని విముక్తి చేసి అంతిమంగా సోషలిజాన్ని, కమ్యూనిజాన్ని స్థాపించే లక్ష్యంతో ఏర్పడిన మన వీర పీఎల్‌జీఏకు రానున్న డిసెంబర్ 2 నాటికి 19 ఏళ్ళు నిండుతాయి. ఈ సందర్భంగా యావత్తు పార్టీ కమిటీలకు, కమాండ్లకు, పార్టీ సభ్యులకు, పీఎల్‌జీఏ కమాండర్లకు, యోధులకు, విప్లవ ప్రజా ప్రభుత్వాల, ప్రజా సంఘాల నాయకులకు-కార్యకర్తలకు, ప్రజా మిలీషియా సభ్యులకు, విప్లవ ప్రజానీకానికీ సెంట్రల్ మిలిటరీ కమిషన్ (సీఎమ్‌సీ), సీపీఐ (మావోయిస్టు) విప్లవాభినందనలు తెలియజేస్తోంది. విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడిని ఓడించడానికి గత సంవత్సర కాలంగా సాగుతున్న రాజకీయ, సైనిక, నిర్మాణ కృషిలో పాల్గొంటున్న కామ్రేడ్స్‌కందరికీ ఈ సందర్భంగా సీఎమ్‌సీ విప్లవాభినందనలు తెలియజేస్తోంది. 'సమాధాన్' దాడిని ఓడించేందుకు సాహసోపేత దాడుల్ని విజయవంతం చేసే క్రమంలో, శత్రువు మన బలగాలపై చేసిన దాడులను సాహసోపేతంగా ప్రతిఘటిస్తూ నాయకత్వ కామ్రేడ్స్‌ను, పార్టీ, పీఎల్‌జీఏ బలగాలను కాపాడుతూ అసువులుబాసిన వీర గెరిల్లాలకు, ఈ సంవత్సర

కాలంలో జరిగిన అనేక ఎన్‌కౌంటర్లలో, బూటకపు ఎన్‌కౌంటర్లలో, విద్రోహాలలో, దుర్ఘటనల్లో, జైళ్ళల్లో, అనారోగ్యంతో, ఇంకా ఇతర కారణాలతో అసువులుబాసిన అమరులందరికీ సీఎమ్‌సీ తలవంచి వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తోంది. అమరులు ఆచరించిన కమ్యూనిస్టు జీవన విలువలను, శతృవుకు తలవంచని వారి ధీరోదాత్తతను, చావుకు వెరువని, అలుపెరుగని పోరాట శైలిని, ప్రజల పట్ల వారి అంకిత భావాన్ని ఆదర్శాలుగా తీసుకుని ఆచరిద్దాం. వారి ఆశయ సాధన కోసం, వారి కలల సాఫల్యం కోసం చివరి వరకు పోరాడుదామని శపథం చేద్దాం.

దేశవ్యాప్తంగా సాగిన గెరిల్లాయుద్ధ చర్యల్లో గాయపడ్డ కామ్రేడ్స్ త్వరగా కోలుకొని సమరోత్సాహంతో సమర రంగంలోకి దూకుతారని సీఎమ్‌సీ విశ్వసిస్తోంది.

డిసెంబర్ 2 నుండి 8 వరకు దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా గ్రామాల్లో, పట్టణాల్లో పీఎల్‌జీఏ 19వ వార్షికోత్సవాన్ని విప్లవోత్సాహంతో, విప్లవ పట్టుదలతో జరపాల్సిందిగా యావత్తు పార్టీ శ్రేణులకు, పీఎల్‌జీఏ యూనిట్లకు, విప్లవ ప్రజా ప్రభుత్వాలకు, ప్రజా సంఘాలకు, విప్లవ ప్రజానీకానికి సీఎమ్‌సీ పిలుపునిస్తోంది. శతృవు కొనసాగిస్తున్న విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' వ్యూహాత్మక దాడిని ఓడించే లక్ష్యంతో పీఎల్‌జీఏను సంఘటితం చేయడం కోసం దేశవ్యాప్తంగా డిసెంబర్ నెలంతా రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్‌ను చేపట్టాలనీ సీఎమ్‌సీ పిలుపునిస్తోంది.

పీఎల్‌జీఏ వార్షికోత్సవాలు జరుపుకోవడమంటే, గడిచిన సంవత్సర కాలంలో పీఎల్‌జీఏ సాగించిన రాజకీయ, సైనిక, నిర్మాణ కృషిలోని సాఫల్య, వైఫల్యాలను సమీక్షించుకోవడం, ఈ కృషిలో మనతో భుజం, భుజం కలిపి నడిచి అమరులయిన వారి ఆదర్శాల నుండి ప్రేరణ పొందడం, శతృవు మన ముందుంచిన సవాళ్లను స్వీకరించి, వాటికి దీటుగా ఎత్తుగడలను రూపొందించుకోవడం, విప్లవోద్యమం ముందున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి తగిన పోరాట, నిర్మాణ రూపాలను, పని పద్ధతులను రూపొందించుకోవడం, రూపొందించుకున్న కర్తవ్యాల అమలు కోసం మావోయిస్టు పోరాట శైలితో ముందుకు సాగడానికి ప్రతినబూనడం. వీటిని గమనంలో ఉంచుకుని పీఎల్‌జీఏ 19వ వార్షికోత్సవాలు జరుపుకుందాం.

భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో, ఐక్యతా కాంగ్రెస్-9వ కాంగ్రెస్ నిర్దేశిత కర్తవ్యాల సాధనకోసం కృషి చేస్తూ, 'సమాధాన్' దాడిని ఓడించడానికి పోరాడుతూ గత 10 నెలల కాలంలో (2018 డిసెంబర్ నుండి 2019 సెప్టెంబరు వరకు) దేశవ్యాప్తంగా 128 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. దండకారణ్యం (డీకే)లో తాడిబల్ల, గుంమర్క; బిహార్-ఝార్ఖండ్ (బీజే), తూర్పు బిహార్-ఈశాన్య ఝార్ఖండ్ (తూ.బి.-ఈ.ఝా.)ల్లో బరీ, దుమరీనాలా, సత్‌నదియా; ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో కితుబా, మాచ్‌కోట్,



నెట్టివేస్తోంది. పీడిత జాతి విముక్తి పోరాటాలలో భాగంగా ఆఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల పోరాటం, యెమెన్‌లో హూతీ తిరుగుబాటు, కుర్దు జాతి విముక్తి పోరాటం మొదలైనవి మరింత మిలిటెంట్‌గా మారుతున్నాయి. అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల్లోని పీడిత సాంఘిక సముదాయాలయిన అల్ప సంఖ్యాక జాతులు, మతమైనారిటీలు, ఉపాధి కోసం వలస వెళ్ళిన, యుద్ధగ్రస్త దేశాల నుండి వలస వెళ్లిన కార్మికులు-ఉద్యోగులు, మహిళలు, ఆదివాసులు/ మూలవాసులు వగైరాలపై వర్గ దోపిడీతో పాటు సాంఘిక అణచివేత, హింస తీవ్రతరమవుతున్న ఫలితంగా ఆ సెక్షన్లు కూడా పోరాడక తప్పని పరిస్థితులు నెలకొంటున్నాయి.

దేశీయంగా చూస్తే, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం మే నెలలో రెండవసారి అధికారంలోకి వచ్చిన వెనువెంటనే 2022 నాటికి బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు రాజ్యాన్ని నెలకొల్పే ఎజెండాను వేగంగా అమల్లోకి తేవడానికి దూకుడుగా ప్రయత్నాలు చేస్తోంది. తమ ప్రభుత్వ దుర్మార్గాల గురించి, అవినీతి గురించి ప్రజలకు తెలియకుండా ఉండేలా సమాచార హక్కు చట్టాన్ని నీరుగార్చేలా సవరించింది. జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల సంఘాలను బలహీనపరచేలా మానవ హక్కుల చట్టాన్ని సవరించింది. ప్రజల మీద, భిన్నాభిప్రాయాలు ఉన్న వారి మీద విరుచుకపడడానికి, తన ప్రత్యర్థులను, మావోయిస్టుల పేరుతో ప్రజా ఉద్యమ కార్యకర్తలను తప్పుడు కేసుల్లో ఇరికించడానికి, ఘోరమైన శిక్షలు విధించడానికి నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారాల్ని పెంచుతూ ఎన్ఐఏ చట్టాన్ని సవరించింది. వ్యక్తులను కూడా ఉగ్రవాదులుగా ప్రకటించడానికి వీలు కల్పించేలా దేశంలోని దళిత, ఆదివాసి, మతమైనారిటి, హక్కుల పోరాటకారులను, మావోయిస్టులను ఉగ్రవాదులుగా ప్రకటించడానికి వీలు కల్పించేలా చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టాన్ని (ఉపా) సవరించింది. తమ రాజకీయ ప్రత్యర్థుల మీద, భిన్నాభిప్రాయాలు ప్రకటించిన వారిమీద, సంఘ్ పరివార్ వ్యతిరేకుల మీద మొత్తంగా ప్రగతిశీల, ప్రజాస్వామిక, విప్లవ శక్తుల మీద అణచివేతను మరింత ఫాసిస్టు పద్ధతుల్లో తీవ్రతరం చేసే వ్యూహంలో భాగమే ఈ చట్ట సవరణలు.

ఇప్పటివరకు గో రక్షణ పేరుతో దళితులపై, ఆదివాసులపై, ముస్లింలపై దాడులు చేసిన హిందూ ఫాసిస్టు మూకలు ఇప్పుడు జై శ్రీరామ్ అని నినదించాలంటూ వారిపై దాడుల్ని తీవ్రతరం చేశాయి. జర్మనీలో హిట్లర్ ఫాసిస్టు నాజీ మూకలు యూదు మతస్థులను వెంటాడి, దాడులు చేసి నిర్మూలించినట్టుగానే గత ఐదేండ్లుగా పీడిత ప్రజలపై కొనసాగిన ఫాసిస్టు దాడులు మరింత తీవ్రతరం కానున్నాయి.

మధ్యతరగతిని, నిరుద్యోగ యువతను, విద్యార్థి-యువజనులను భ్రమల్లో ముంచెత్తడానికి, 2024 నాటికి దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని, తద్వారా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామని, అపుడు దేశంలో పేదరికం ఉండదని మోదీ ప్రభుత్వం తెగ ఊదరగొడుతోంది. నిజానికి దేశంలో పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీ వల్లా

జపాన్, ఆస్ట్రేలియాల దూకుడును ధీటుగా ఎదుర్కొంటామని చైనా తన రక్షణ శ్వేతపత్రంలో హెచ్చరించింది. మరోవైపు ఇప్పటివరకు ఉగ్రవాదంపై పోరుకు ప్రాధాన్యతనిచ్చిన అమెరికా తన వ్యూహాత్మక, ఆర్థిక ప్రయోజనాల కోసం ఇక చైనా, రష్యాలతో పోటీకీ, అవసరమైతే సంఘర్షణలకు దిగాలని నిశ్చయించుకుంది.

యూరోపియన్ యూనియన్ (ఈయూ) దేశాల్లో పెట్టుబడిదారీ వర్గానికీ, కార్మిక వర్గానికీ మధ్య వైరుధ్యాలు తీవ్రతరమవుతున్న ఫలితంగా అక్కడ ప్రజా పోరాటాలు చెలరేగుతున్నాయి. ఈయూలోని దాదాపు అన్ని దేశాల్లో సామాజిక సంక్షేమ పథకాలను, భద్రతను నీరుకారుస్తూ కార్మిక హక్కులను హరించే చట్టాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం, మధ్యతరగతి వర్గం పోరాటాలు చేస్తున్నాయి. ఈ మధ్య కాలంలో జర్మనీ, పోర్చుగల్, బెల్జియంలలో కనీస వేతనాల కోసం సమ్మెలు జరిగాయి. ఫ్రాన్స్‌లో 'యెల్లో వెస్ట్' ఆందోళనకారుల ఉద్యమం కొనసాగడంతో పాటు, పెట్రోల్ ధరల తగ్గింపు కోసం సమ్మెలు జరిగాయి. పోలెండ్‌లో ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేశారు. హంగేరిలో ఓవర్ టైం పనికి చెల్లింపుల కోసం సమ్మె జరిగింది.

పశ్చిమాసియాలో సౌదీ అరేబియాపై ఆధారపడి మరోమారు యుద్ధాన్ని రగిలించడం కోసం అమెరికా బరితెగిస్తున్నది. జెరూసలెంను ఇజ్రాయిల్ రాజధానిగా గుర్తించడం ద్వారా పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి మరింత తీవ్రతరమైంది. సిరియాలో అంతర్యుద్ధాన్ని ఆరనిచిచ్చులా రగిలిస్తూనే ఉంది. లెబనాన్, ఇరాన్‌లలో అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టేందుకు అమెరికా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. వెనిజూలాలో పాలకవర్గాల మధ్య ఘర్షణను సాకుగా చేసుకొని అమెరికా అనుసరిస్తున్న జోక్యందారీ విధానం, రష్యా, చైనా సైనిక బలగాలు ఆ దేశంలో తిష్ట వేయడం ద్వారా అంతర్యుద్ధ ప్రమాదం తీవ్రతరమైంది. తాజాగా ఈ సంవత్సరం (2019) మే నెలలో యూరోపియన్ యూనియన్‌లోని పలు ప్రముఖ దేశాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ ఇరాన్‌తో కుదుర్చుకున్న అణు ఒప్పందాన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఏకపక్షంగా ప్రకటించాడు. ఈ ఒప్పందాన్ని రద్దు చేస్తూ ప్రకటించిన వెంటనే ఇరాన్‌పై తీవ్రమైన ఆర్థిక ఆంక్షలు విధించింది. దానిని దిగ్బంధించడానికి అమెరికా యుద్ధనౌకను హోర్ముజ్ జలసంధికి పంపించాడు. ఇరాన్‌తో అణు ఒప్పందం నుండి వైదొలగి దాని చమురు ఎగుమతులపై అమెరికా విధించిన ఆంక్షల వల్లా ప్రపంచ చమురు మార్కెట్ అల్లాకల్లోలమవుతోంది. చైనాతో అమెరికా వాణిజ్యయుద్ధంతో ప్రపంచ మార్కెట్ కుదిపివేయబడుతున్నది. దీంతో 2008లో మొదలై కొనసాగుతున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభం మరింతగా తీవ్రతరం కానుంది. ఈ ఆర్థిక సంక్షోభ తీవ్రతను వెన్నంటి ప్రపంచ వ్యాప్తంగా–అమెరికా, యూరప్ సహా వెనుకబడిన దేశాల్లో సైతం జాత్యహంకార ధోరణులు, ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్నాయి. ఇవన్నీ ప్రపంచ వ్యాప్తంగా పీడిత వర్గాలయిన కార్మిక, కర్షక, మధ్యతరగతి ప్రజలను, జాతీయ పెట్టుబడిదారులను పోరాడక తప్పని పరిస్థితుల వైపు



గుమ్మిరేవుల; మహారాష్ట్ర–మధ్యప్రదేశ్–ఛత్తీస్‌గఢ్ (ఎమ్ఎమ్‌సీ)లో సీతాగుట్ట; ఒడిశాలో మైన్‌పూర్ ఏరియాలో కట్టీగాం, మాందగిరి ఘటనల్లో మనకు తీవ్రమైన నష్టాలు జరిగాయి. ముఖ్యంగా మన ఎత్తుగడల ఎదురుదాడి క్యాంపెయిన్ (టీసీఓసీ) ముగిసిన తరువాత మన బలగాలు వికేంద్రీకరించబడి, మాస్‌వర్క్‌లోకి వెళ్ళిన తరువాత జూన్ నుండి సెప్టెంబర్ వరకు మనకు ఒడిశా, ఏఓబీ, ఎమ్ఎమ్‌సీ, డీకేల్లో ఎక్కువ నష్టాలు జరిగాయి. ఇవన్నీ రహస్య పనివిధానం అమలులో, గెరిల్లాయుద్ధ నియమాల అమలులో కొనసాగుతున్న లోపాల్ని సరిదిద్దుకోని ఫలితంగా జరిగిన నష్టాలే. ఈ ఘటనలే కాకుండా ఇతరత్రా ఎన్‌కౌంటర్లలో, బూటకపు ఎన్‌కౌంటర్లల్లో అనేకమంది కామ్రేడ్స్ తమ ప్రాణాలు కోల్పోయారు. మొత్తంగా చూస్తే, దండకారణ్యంలో 78 మంది; బిహార్–ఝార్ఖండ్, తూర్పు బిహార్–ఈశాన్య ఝార్ఖండ్‌ల్లో 16 మంది; ఒడిశాలో 11 మంది; ఏఓబీలో 14 మంది; తెలంగాణలో ఒకరు; ఎమ్ఎమ్‌సీలో 8 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. వీరిలో 36 మంది మహిళా కామ్రేడ్స్ ఉన్నారు.

ఈ సంవత్సర కాలంలో అమరులైన వారిలో జోనల్/డివిజనల్/జిల్లా కమిటీ/సీవైపీసీ సభ్యులు ఐదుగురు; ఏసీ/పీపీసీ సభ్యులు 25 మంది; పార్టీ/పీఎల్‌జీఏ (ప్రధాన, ద్వితీయ బలగాలు) సభ్యులు 67 మంది; విప్లవ ప్రజా ప్రభుత్వాల (ఆర్‌పీసీ), ప్రజా సంఘాల నాయకులు, సభ్యులు 7 గురు; మిలీషియా కమాండర్లు, సభ్యులు 13 మంది; విప్లవ ప్రజానీకం 11 మంది ఉన్నారు.

## విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడిని ఓడించేందుకై దేశవ్యాప్తంగా మనం సాగించిన రాజకీయ, సైనిక, నిర్మాణ కృషి ఫలితాలు

డిసెంబర్ 2018 నుండి 2019 సెప్టెంబర్ వరకు గడిచిన 10 నెలల కాలంలో మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ వివిధ గెరిల్లా జోన్లల్లో, ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లో దాదాపుగా 360 చర్యలు నిర్వహించింది. శత్రు సాయుధ బలగాలపై సుమారు 70 చర్యల్ని నిర్వహించింది. ఇందులో కొన్ని పెద్ద చర్యలు కాగా, అత్యధికం చిన్న, మధ్యరకం చర్యలు. సుమారు 130 ఎన్‌కౌంటర్లలో పోలీసు–పారామిలటరీ–కమెండో బలగాలతో పీఎల్‌జీఏ బలగాలు తలపడ్డాయి.

దండకారణ్యంలో నవంబర్ 2018లో జరిగిన ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల బహిష్కరణ సమయంలో సాగించిన టీసీఓసీతో పాటు ఈ సంవత్సరం జనవరి నుండి జూన్ వరకు సాగిన టీసీఓసీలో గెరిల్లాయుద్ధ చర్యల్లో 75 మంది పోలీసు, పారా మిలిటరి, కమాండో బలగాలను నిర్మూలించి, 147 మందిని గాయపరిచి, 13 ఆయుధాల్ని స్వాధీనం చేసుకున్నాం. దండకారణ్యంలో చేసిన గెరిల్లాయుద్ధ చర్యల్లో– దంతెవాడ ఎమ్ఎల్ఏ భీమా మండావితో పాటు ఐదుగురు పోలీసుల నిర్మూలన, ఉత్తర గఢ్‌చిరోలీలో జాంబుర్‌ఖేడా వద్ద 15 మంది సీ–60 కమాండోలను నిర్మూలించిన సాహసిక ఆంబుష్, ఉత్తర బస్తర్‌లోని మహలా వద్ద

నలుగురు బీఎస్‌ఎఫ్ జవాన్ల నిర్మూలన, 15 మంది పోలీసులను గాయపరచడం, పశ్చిమ బస్తర్‌లోని మురుదొండ వద్ద ఎమ్‌పీవీ వాహనాన్ని పేల్చివేసిన ఘటన, కేశ్‌కుతుల్ ఆంబుష్ వంటివి పెద్ద చర్యలు కాగా, మిగతావి చిన్న, మధ్య రకం చర్యలు.

ఈ సంవత్సరం బిహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియాలో మన పీఎల్‌జీఏ గెరిల్లా బలగాలు మే-జూన్ నెలల్లో సాగించిన ఎత్తుగడల ఎదురుదాడి క్యాంపెయిన్ (టీసీఓసీ) విజయవంతం అయ్యింది. ఇందులో దుమ్కా జిల్లా, సరండ ప్రాంతంలోని సరైకేలా-ఖరసవా జిల్లాలలో దుమ్కా, తిర్‌డీహ్ వంటి ఆంబుష్‌ల్లో సుమారు 10 మంది పోలీసులు నిర్మూలించబడి 32 మంది పోలీసులు గాయపడ్డారు. చాలా రోజుల తరువాత దుమ్కా, సరండా మొదలైన ప్రాంతాలలో తిరిగి టీసీఓసీ కొనసాగి విజయవంతం కావడం విప్లవ శ్రేణుల్లో, ప్రజల్లో ఉత్తేజాన్ని కలిగించింది.

ఏఓబీలో గెరిల్లా బలగాలు కొన్ని చిన్న చర్యలు, సాబోటేజీ చర్యలు నిర్వహించడంతో పాటు కొంతమంది ఇన్‌ఫార్మర్లను నిర్మూలించాయి.

ఒడిశాలో పరిమిత సంఖ్య, అనేక పరిమితులు ఉన్నప్పటికీ శత్రు సాయుధ బలగాలపై కొన్ని ఆంబుష్‌లు/యుద్ధ చర్యలు నిర్వహించడం మంచి పరిణామం.

తెలంగాణ, డీకే గెరిల్లా బలగాలు కలిసి సరిహద్దు ప్రాంతంలో జాయింట్ ఆపరేషన్‌లో పాల్గొని శత్రుదాడిని నిలువరించేందుకు కృషి చేసాయి. డీకేలో విజయవంతమైన కొన్ని సాయుధ చర్యల్లో తెలంగాణ బలగాలు భాగమైనాయి.

దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాల్లో గడిచిన 10 నెలల కాలంలో సాగిన గెరిల్లాయుద్ధ చర్యల్లో అత్యధికం శత్రు కార్పెట్ సెక్యూరిటీ ప్రాంతాల్లోవే కావడం విశేషం. అలాగే ఈ ఘటనల్లో నిర్మూలించబడిన పోలీసుల్లో అత్యధికం పారా మిలిటరి, కమాండో బలగాలే.

ఈ సంవత్సరం ఏప్రిల్-మే నెలల్లో మన పార్టీ పార్లమెంటరీ ఎన్నికల బహిష్కరణ క్యాంపెయిన్‌ను దేశవ్యాప్తంగా ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లో, గెరిల్లాజోన్లలో విస్తృతంగా నిర్వహించింది. బూటకపు పార్లమెంటరీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం నూతన ప్రజాస్వామిక గణతంత్ర వ్యవస్థ స్థాపనా లక్ష్యంలో భాగంగా నేడు విప్లవ ప్రజా ప్రభుత్వాలను నిర్మించుకోవడమేననే సందేశాన్నీ, విప్లవ ప్రజా ప్రభుత్వాలు అమలు చేసే ప్రత్యామ్నాయ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాయి. డీకేలో అనేక ఆర్‌పీసీలు పూర్తిగా పార్లమెంటరీ ఎన్నికలను బహిష్కరించగా, వందలాది గ్రామాల్లో నామమాత్ర పోలింగ్ మాత్రమే జరిగింది. ఉద్యమ ప్రాంతాల్లో పార్లమెంటరీ ఎన్నికల బహిష్కరణ విస్తృతమైన రాజకీయ-సైనిక క్యాంపెయిన్‌గా కొనసాగింది. దీంతో శత్రువు వందలాది పోలింగ్ బూతులను 'సురక్షిత' ప్రాంతాలకు తరలించుకోవాల్సి వచ్చింది. దేశంలోని మన ఉద్యమ ప్రాంతాల్లో లక్షలాదిగా పోలీసు, పారా మిలిటరి, కమాండో బలగాలను మోహరించి శత్రువు జరిపిన ఎన్నికలు వాటి పట్ల ప్రజల



అభివృద్ధి చేసుకున్నట్లే యూబీజీఎల్, రాకెట్ షెల్లింగ్ నుండి ఆత్మరక్షణ చేసుకునే పద్ధతులను అభివృద్ధి చేసుకుని నష్టాలను నివారించుకోవాలి. ఇందుకు అభివృద్ధి చేసుకున్న పద్ధతులపై మన బలగాలను తర్ఫీదు చేసుకుని దైనందిన జీవితంలో అమలు చేయాలి. అలాగే శత్రు ఆర్టిలరి దాడులను తిప్పికొట్టేలా మన ఆత్మరక్షణ-దాడి పద్ధతుల్లో ఇంప్రువైజ్డ్ ఆర్టిలరిని మన పీఎల్‌జీఏ ప్రధాన బలగాల నుండి మొదలుకుని మిలీషియా వరకు ఉపయోగించాలి.

**సెంట్రల్ మిలిటరి కమిషన్ పిలుపు :**

అంతర్జాతీయంగా, దేశీయంగా మౌలిక వైరుధ్యాలు తీవ్రతరమవుతున్న ఫలితంగా విప్లవానుకూల పరిస్థితులు పెంపొందుతున్నాయి.

పెట్టుబడిదారీ/సామ్రాజ్యవాద వ్యవస్థలో మున్నెన్నటికంటే తీవ్రస్థాయిలో గత సంవత్సరం అమెరికా-చైనా సామ్రాజ్యవాద దేశాల మధ్య బద్దలైన వాణిజ్యయుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ఈ సంవత్సరం జూన్‌లో జపాన్‌లో జరిగిన జి-20 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కలిసి ఇరువైపులా పెంచిన వాణిజ్య సుంకాలను ఉపసంహరించుకోవడానికి చర్చలు జరపాలని, తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించుకున్నప్పటికీ ఈ వాణిజ్యయుద్ధం తీవ్రంగా కొనసాగుతున్నది. వాణిజ్య, కరెన్సీ యుద్ధాలతో తీవ్రతరమైన అమెరికా-చైనాల మధ్య వైరుధ్యాలు ఇప్పుడు సైనికరంగంలో కూడా విస్తరించాయి. చైనా, రష్యాలకు వ్యతిరేకంగా అమెరికా అనుసరిస్తున్న విధానాలు ఈ దేశాల మధ్య పెరుగుతున్న సైనిక వైరాన్ని సూచిస్తున్నాయి. ఈ మధ్య రష్యాతో మధ్యశ్రేణి అణు క్షిపణుల (ఐఎన్‌ఎఫ్-ఇంటర్మీడియట్ రేంజ్ న్యూక్లియర్ ఫోర్సెస్ ట్రీటీ) ఒప్పందాన్ని అమెరికా ఏకపక్షంగా రద్దు చేసింది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా, రష్యాలు 500 నుండి 5000 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలపై దాడి చేయగల మధ్యశ్రేణి క్షిపణులను పరిమితం చేసుకోవాల్సి ఉంది. కానీ చైనా దూరశ్రేణి క్షిపణులను సమకూర్చుకుంటుందని, రష్యా కూడా యదేచ్ఛగా ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఆరోపిస్తూ అమెరికా ఐఎన్‌ఎఫ్ ఒప్పందం నుండి వైదొలగింది. తన అణు క్షిపణులను రష్యా, చైనా పొలిమేరల్లో మోహరించడానికి సిద్ధమవుతున్నది. అది ఇప్పటికే చైనాను కట్టడి చేయడానికి దక్షిణ కొరియాలో థాడ్ క్షిపణి వ్యవస్థను మోహరించింది. అది జపాన్, ఆస్ట్రేలియాతో కలసి సైనిక విన్యాసాలు నిర్వహించింది. అది చైనాకు వ్యతిరేకంగా తైవాన్, హాంగ్‌కాంగ్‌ల్లో జరుగుతున్న అల్లర్లను ఎగదోయడానికి ప్రయత్నిస్తున్నది. దీంతోపాటు గతంలో 80వ దశకంలో అమెరికా, రష్యాల మధ్య కుదిరిన న్యూస్టార్ట్ (నూతన వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం-న్యూ స్ట్రాటజికల్ ఆర్మ్స్ రిడక్షన్ ట్రీటి) ఒప్పందపు గడువు 2021కి ముగిసిపోనుంది. ఆ గడువును పొడిగించడానికి అమెరికా సిద్ధపడడం లేదు. అమెరికా,

ముందుండి నడిపేలా, అన్ని స్థాయిల కమిషన్లు, కమాండ్లు, కమాండర్లు తమ శక్తి సమర్థతలను పెంచుకోవాలి.

- అన్ని స్థాయిల కమాండ్లు, కమిషన్ల శక్తి సమర్థతలను పెంచడానికి తోడ్పడేలా వాటి సమావేశాలు రెగ్యులర్‌గా జరిగేలా చూడాలి.
- గడ్డుస్థితిని అధిగమించడానికి తోడ్పడే లక్ష్యంతో పార్టీ, పీఎల్‌జీఏ బలగాల సైద్ధాంతిక-రాజకీయ స్థాయిని పెంచే క్యాంపెయిన్‌ను ఎస్ఏసీ/ఎస్‌జడ్‌సీ/ఎస్‌సీలు చేపట్టాలి.
- శత్రువు అనుసరిస్తున్న కౌంటర్ గెరిల్లా వార్‌ఫేర్ ఎత్తుగడలను తిప్పికొట్టేలా మన బలగాలకు మిలిటరి తర్ఫీదును అందించాలి.
- పార్టీ, మిలిటరి రంగ నాయకత్వ శక్తుల తర్ఫీదు కార్యక్రమాల్ని (లీడర్‌షిప్ ట్రైనింగ్ కార్యక్రమం (ఎల్‌టీపీ)), మిలిటరీ రంగ నాయకత్వ తర్ఫీదు కార్యక్రమాల్ని (ఎమ్ఎల్‌టీపీ) కొనసాగించి అన్ని స్థాయిల్లో నాయకత్వ శక్తుల్ని తర్ఫీదు చేసుకోవాలి.
- అన్ని కంబాట్ యూనిట్లలో ఎంపిక చేసిన కామ్రేడ్స్‌కు స్నైపర్, బూబీట్రాప్స్, రిమోట్ల టెక్నాలజీపై శిక్షణా తరగతులు నిర్వహించి ఈ విషయాల్లో స్పెషలిస్టులను తయారు చేసుకోవాలి. యుద్ధచర్యల్లో విజయాల రేటును పెంచాలి. యుద్ధచర్యల్లో విజయాల సాధన కోసం ఇంప్రూవైజ్డ్ ఆర్టిలరిని విస్తృతంగా ఉపయోగించాలి.
- శత్రువు చేపట్టే ప్రతి ఆపరేషన్‌ను (కూంబింగ్, మన బలగాలపై దాడి ఆపరేషన్స్) నాయకత్వ కామ్రేడ్స్ (ఎస్‌జెడ్‌సీ/ఎస్ఎమ్‌సీ సభ్యులు, డీవీసీ/సీవైపీసీ సభ్యులు) నిర్దిష్టంగా అధ్యయనం చేసి అందులో శత్రువు అనుసరించిన ఎత్తుగడల బలం, బలహీనతలను గుర్తించాలి. వాటి ఆధారంగా శత్రు బలగాల దాడులను వీలైనంత వరకూ నివారించే, వాడి దాడుల్లో మన నష్టాల రేటును తగ్గించే విధంగా, వీలైనంత వరకూ శత్రు బలగాలను నిర్మూలించే విధంగా మన డిఫెన్స్, అఫెన్స్ ఎత్తుగడలను అభివృద్ధి చేసుకోవాలి.
- శత్రు బలహీనతలను అధ్యయనం చేయడం, మెరుగైన ప్లానింగ్, సమర్థవంతమైన సీ-4, దృఢంగా/సాహసోపేతంగా పోరాడడం, త్యాగ సంసిద్ధత పెంచుకోవడం ద్వారా యుద్ధ చర్యల్ని విజయవంతం చేయాలి. పీఎల్‌జీఏ ప్రతిఘటనా సామర్థ్యం పెంచడం కోసం తీవ్రంగా కృషి చేయాలి.
- గత కొద్ది సంవత్సరాలుగా శత్రువు మోర్టార్లను, అండర్ బ్యారల్ గ్రెనేడ్ లాంచర్లను (యూబీజీఎల్స్‌ను) వాడుతున్నప్పటికీ గత రెండు సంవత్సరాల నుండి రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్ (ఆర్‌పీజీ)లను కూడా వాడుతూ మన బలగాలపై విపరీతంగా షెల్లింగ్ చేస్తున్నాడు. మోర్టార్ షెల్లింగ్ నుండి మనం రక్షణ చర్యలు తీసుకోవడంలో ఆత్మరక్షణ పద్ధతులను



నిర్లిప్తతను, ఎన్నికల బూటకత్వాన్ని, డొల్లతనాన్ని బయట పెట్టాయి.

ఈ కాలంలో ఉద్యమ ప్రాంతాల్లో ప్రజా శత్రువులైన ఇన్‌ఫార్మర్లపై, దోపిడి రాజకీయ నాయకులపై, విప్లవ ప్రతీఘాతకులపై, విప్లవ ద్రోహులపై మన పీఎల్‌జీఏ ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలు, ప్రజలు కలిసి దాదాపు 94 చర్యలు నిర్వహించి 75 మందిని నిర్మూలించాయి.

దేశవ్యాప్తంగా విప్లవోద్యమ గడ్డు పరిస్థితిని అధిగమించడానికి, 'సమాధాన్' దాడిని ఓడించడానికి మన ఉద్యమం కొనసాగుతున్న వివిధ స్పెషల్ ఏరియాలు/స్పెషల్‌జోన్లు/రాష్ట్రాలలో మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ బలగాలు, విప్లవ ప్రజా నిర్మాణాలు, ప్రజలు వివిధ స్థాయిల్లో గెరిల్లాయుద్ధాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సర కాలంలో వివిధ స్పెషల్ ఏరియాల్లో/స్పెషల్ జోన్లలో/రాష్ట్రాల్లో సాపేక్షికంగా సంఘటితపడ్డానికి కృషి చేసాం. దేశంలోని వివిధ అటవీ ప్రాంతాల్లో జల్-జంగల్-జమీన్-ఇజ్జత్-అధికార్ కోసం సామ్రాజ్యవాద వ్యతిరేక, దళారీ నిరంకుశ బూర్జువా వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు కొనసాగుతున్నాయి. దేశ అభివృద్ధి పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల ప్రాకృతిక సంపదలను కొల్లగొట్టడానికి, ఉద్యమాన్ని అణచివేయడానికి కేంద్ర రాష్ట్ర పోలీసు బలగాలను మోహరించి కొనసాగిస్తున్న మైనింగ్‌ను, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను అడ్డుకోవడంలో భాగంగా పీఎల్‌జీఏ బలగాలు విస్తృతంగా ప్రజలను కదిలించి 65 గెరిల్లా చర్యలలో కోట్లాది రూపాయల దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసాయి. దండకారణ్యంలోని కిరందూల్-బైలదిల్లా పర్వత శ్రేణుల్లోని 11బీ డిపాజిట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత బడా కార్పొరేట్ కంపెనీ-అదానీకి లీజ్‌కు ఇవ్వడాన్ని నిరసిస్తూ నందరాజ్ పర్వతాన్ని కాపాడుకోవాలని నినదిస్తూ ప్రజలు పోరాడుతున్నారు. ఉద్యమ ప్రాంతాలంతటా దెబ్బతిన్న ప్రజా నిర్మాణాల పునర్నిర్మాణం-కన్సాలిడేషన్ కొనసాగుతోంది. దండకారణ్యంలో పితృస్వామ్య వ్యతిరేక క్యాంపెయిన్, బీజే, తూ.బి.-ఈ.ఝా.ల్లో, ఒడిశా, ఎమ్ఎమ్‌సీల్లో బోల్షివీకరణ క్యాంపెయిన్, తెలంగాణలో ప్రజాసంఘాల దిద్దుబాటు క్యాంపెయిన్ కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా పార్టీ కన్సాలిడేషన్ క్యాంపెయిన్ మొదలయింది. సెంట్రల్ రీజియన్‌లో పీఎల్‌జీఏ బలగాల్లో కంబాట్ స్కిల్స్-టెక్నికల్ స్కిల్స్‌ను పెంపొందించడానికి పలు విషయాలపై ట్రైనింగ్ కొనసాగుతోంది. స్థానిక స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు వ్యతిరేక ఐక్య ఉద్యమాల నిర్మాణం ప్రారంభమైంది.

దేశవ్యాప్తంగా అన్ని స్థాయిల్లో మన పార్టీ కమిటీలు వర్తమాన రాజకీయ పరిస్థితుల్లో, విశాల ప్రజల సమీకరణకు ఉపయోగపడే కార్యక్రమాలను రూపొందించుకుంటూ, సమరశీలతతో, ధైర్యసాహసాలతో పోరాటాలకు నాయకత్వాన్ని అందించడానికి కృషి చేస్తున్నాయి. వర్గ పోరాటాన్ని కొనసాగిస్తూ, ప్రజా పునాదిని పెంచుకుంటూ పార్టీని, పీఎల్‌జీఏనూ పటిష్ట

పరుచుకుంటూ గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేయడానికీ అన్ని స్థాయిల పార్టీ కమిటీలు, యూనిట్లు, పీఎల్‌జీఏ కమాండ్లు, యూనిట్లు, ప్రజా రాజ్యాధికార అంగాలు, ప్రజా నిర్మాణాలు అన్నీ సమైక్యంగా కృషి చేస్తున్నాయి. ఈ కృషి ప్రస్తుతం ప్రాథమికంగానే ఉన్నప్పటికీ మూడు అద్భుత ఆయుధాలైన పార్టీ, పీఎల్‌జీఏ, ఐక్యసంఘటనలు సమైక్యంగా కృషిని కొనసాగించగలిగితే ఈ కృషిలో పాజిటివ్ ఫలితాలే గడ్డుస్థితిని అధిగమించడానికి ప్రాతిపదికలవుతాయి. ఈ కృషిలోని అనుభవాల్ని సంశ్లేషించుకుంటూ పాజిటివ్‌పై ఆధారపడి, నెగెటివ్‌ను నివారించుకుంటూ, సాధించిన విజయాలను ప్రజల్లో, కాడర్‌లో ప్రచారం చేస్తూ, ఆ విజయాలను కాపాడుకుంటూ పురోగమిద్దాం.

**విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడిని ఓడించేందుకు సామ్రాజ్యవాద వ్యతిరేక, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేద్దాం. ఈ వర్గ పోరాటాల ద్వారా ప్రజా పునాదిని పెంచుకుంటూ, పార్టీనీ, పీఎల్‌జీఏనూ పటిష్టపరుచుకుంటూ గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేద్దాం.**

2017 మేలో మొదలయిన 'సమాధాన్' దాడి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మరింత తీవ్రంగా అమలవుతోంది. విప్లవోద్యమ ప్రభావిత రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నా, కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, ప్రాంతీయ పార్టీలైన టీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్, టీఎమ్‌సీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 'సమాధాన్' దాడి తీవ్రంగానే కొనసాగుతోంది.

కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఆగస్టు 26నాడు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అధ్యక్షతన మావోయిస్టు ఉద్యమ ప్రభావిత 10 రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూపీఏ కాలంలో (2009-13) మావోయిస్టు ఉద్యమ తీవ్రతను, ఎన్‌డీఏ-1 కాలంలో (2014-18) మావోయిస్టు ఉద్యమ తీవ్రతను పోల్చి విశ్లేషించి ప్రస్తుత స్థితిని సమీక్షించారు. ఈ సమీక్ష ఆధారంగా 2018 చివరి నాటికి 'వామపక్ష తీవ్రవాదం' దేశవ్యాప్తంగా పది రాష్ట్రాల్లోని 60 జిల్లాలకు మాత్రమే పరిమితమయ్యిందనీ, అందులోనూ మూడింట రెండొంతుల ఘటనలు 10 జిల్లాల్లో మాత్రమే జరిగాయని అంచనా వేశారు. అలాగే ఈ సంవత్సరం మొదటి ఐదు నెలల్లో 310 మావోయిస్టు సంబంధిత ఘటనలు జరిగాయని అంచనా వేశారు.

ఈ సమీక్షపై, అంచనాపై ఆధారపడి రానున్న మూడేళ్ళ కాలంలో 'నక్సల్స్ లేని నవ భారతాన్ని' నిర్మించే 'కార్యాచరణ పథకాన్ని' కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించాడు. 2017 మేలో రూపొందించిన 'సమాధాన్' వ్యూహాత్మక దాడిలో భాగంగానే ఆగస్టు 26నాటి పై



చేసుకోవాలి.

కార్పొరేట్ సెక్యూరిటీ ప్రాంతాల్లో సహితం ప్రజా రాజ్యాధికారాన్ని అమలు చేయడంలో మనకు లభిస్తున్న నూతన అనుభవాల ఆధారంగా విప్లవ ప్రజా కమిటీలను/జనతన సర్కార్లను చురుగ్గా పని చేయించాలి.

పీఎల్‌జీఏను రాజకీయంగా-మిలిటరిపరంగా-నిర్మాణపరంగా సంఘటితం (కన్సాలిడేషన్) చేసుకోవాలి. పీఎల్‌జీఏను సంఘటితం చేసుకోవడానికి గత కొంత కాలంగా మనం చేస్తున్న కృషి వల్ల పాజిటివ్ ఫలితాలు సాధిస్తున్నాం. ఈ పాజిటివ్ ఫలితాలపై ఆధారపడి కింద పేర్కొంటున్న ఈ కర్తవ్యాల ఆధారంగా పీఎల్‌జీఏను మరింత సంఘటితం చేసుకోవాలి.

- దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా పీఎల్‌జీఏలోకి రిక్రూట్‌మెంట్ పెంచుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ప్రజా పునాదిని పెంచుకోవడానికి విశాల ప్రజలను రాజకీయంగా సమీకరిస్తూ వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ, అందులో ముందుకు వచ్చే క్రియాశీల, సమరశీల శక్తులను గుర్తించి వారిపై శ్రద్ధపెట్టి రిక్రూట్‌మెంట్‌ను పెంచుకోవాలి. ఉద్యమం బలహీనంగా ఉన్నచోట్ల పరిమిత వ్యక్తులను, సాపేక్షికంగా ఉద్యమం బలంగా ఉన్నచోట్ల పదుల, వందల సంఖ్యలో రిక్రూట్ చేసుకోవాలి.
- పీఎల్‌జీఏను సంఘటితం చేయడానికి చేపట్టే రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్లను విజయవంతం చేయడం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమం ప్రాథమికంగా ఉన్నచోట నుండి మొదలుకొని ఉన్నత స్థాయికి అభివృద్ధి చెందిన ప్రాంతాల వరకు, మైదాన, అటవీ ప్రాంతాల నుండి మొదలుకొని పట్టణ ప్రాంతాల వరకు గల పార్టీ సెల్స్, అన్ని రకాల ప్రజా సంఘాలు, ప్రజా మిలీషియా, విప్లవ ప్రజా ప్రభుత్వాలు తమ తమ యూనిట్ల నుండి నూతన శక్తులను రిక్రూట్ చేసే సంకల్పంతో పీఎల్‌జీఏ వార్షికోత్సవాన్ని జరుపుకోవాలి. ఈనాడు పీఎల్‌జీఏకు కేవలం పోరాట యోధులు (ఫైటర్స్), కమాండర్లే కాదు, పొలిటికల్ కమిస్సార్లు, మేధావులు, అకడమిక్ విద్యనందించే టీచర్లు, డాక్టర్లు, కమ్యూనికేషన్ పర్సన్స్, కార్పెంటర్లు, ఎలక్ట్రీషియన్స్, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఆయుధాల తయారీ నిపుణులు వగైరా సమస్త వృత్తి నిపుణుల అవసరం ఉంది. అందుకే దేశంలో ప్రతి విప్లవ ప్రజా సంఘ యూనిట్ నుండి ప్రతి సంవత్సరం నూతన శక్తులు భర్తీ అయ్యేలా రాజకీయ, నిర్మాణ కృషి సాగించాలి.
- ప్రస్తుతం విప్లవోద్యమ గడ్డుస్థితిలో దేశవ్యాప్తంగా విప్లవోద్యమంపై పాలకవర్గాలు తీవ్రమైన ఫాసిస్టు దాడిని కొనసాగిస్తున్న స్థితిలో, కార్పొరేట్ సెక్యూరిటీ దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా విస్తరించిన స్థితిలో విశాల ప్రజలను రాజకీయంగా కదిలించే, గెరిల్లాయుద్ధాన్ని నడిపే సృజనాత్మక ఎత్తుగడలను రూపొందించేలా, వాటిని ఫీల్డ్‌లో

పటిష్టవంతం చేసుకోవాలి.

విప్లవ ప్రతీఘాతుక 'సమాధాన్' దాడిని ఓడించడం కోసం దేశవ్యాప్తంగా మనం మొదట మన పార్టీ, పీఎల్‌జీఏను, ప్రజా సంఘాలను, ప్రజా రాజ్యాధికార అంగాలను శత్రు దాడి నుండి కాపాడుకోవాలి. 'సమాధాన్' దాడిని ఓడించడం కోసం మనం క్రియాశీల ఆత్మరక్షణా ఎత్తుగడలను అనుసరిస్తున్నాం. మన నష్టాల నివారణకు మొదట రహస్య పనివిధానం అమలులో, గెరిల్లా యుద్ధ నియమాల అమలులో జరుగుతున్న లోపాలను సరిదిద్దుకోవాలి. మొదట మన శక్తులను కాపాడుకుంటేనే, చురుకైన ఆత్మరక్షణా ఎత్తుగడలలో భాగంగా శత్రువుపై దాడులు చేయగలుగుతాం. రూపొందించుకున్న రహస్య పని విధానపు, గెరిల్లా యుద్ధపు నియమాలను అమలు చేయడంలోని లోపాల ఫలితంగా మన పార్టీ, పీఎల్‌జీఏ బలగాలు నష్టపోవడంతో మన పోరాట సామర్థ్యం తగ్గిపోతున్నది. అందువల్ల మన నష్టాల్ని నివారించుకుంటూ, మన బలగాల్ని కాపాడుకుంటూ, పోరాట సామర్థ్యాన్ని పెంచుకుంటూ శత్రువుపై గెరిల్లా యుద్ధాన్ని కొనసాగించాలి.

వర్గపోరాటంలో ముందుకు వచ్చే శక్తులతో పార్టీ, పీఎల్‌జీఏనూ పటిష్టపరుచుకుంటూ, శత్రు దాడుల నుండి మన నాయకత్వాన్ని, బలగాలను కాపాడుకుంటూ దేశవ్యాప్త ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లో, గెరిల్లాజోన్లల్లో శక్తిమేరకు గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం–తీవ్రతరం చేయాలి. శత్రువు కొనసాగించే 'సమాధాన్' దాడుల మధ్యనే, దాన్ని ప్రతిఘటించడానికి టీసీఓసీలను కొనసాగిస్తూనే భర్తీ అభియాన్ల (రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్స్)ను సఫలం చేసి, పీఎల్‌జీఏను పటిష్టవంతం చేయాలి.

శత్రు కార్పెట్ సెక్యూరిటీని బలహీనపరిచేలా, ఆ ప్రాంతాల్లో శత్రువు సంఘటితపడకుండా గెరిల్లాయుద్ధ ఎత్తుగడలను మరింత అభివృద్ధి చేయాలి. మిలీషియా ద్వారా ఆ ప్రాంతాల్లో నిరంతరం శత్రువును చికాకు పరచాలి. ప్రధాన, ద్వితీయ, పునాది బలగాలు కలిసి ఆ ప్రాంతాల్లో మైన్ యుద్ధతంత్రాన్ని విస్తృతం చేయాలి. స్నైపర్ టీములతోపాటు అనేక రూపాల్లో చిన్న టీముల్ని ఏర్పరచి పోలీసు, పారా మిలిటరీ, కమాండో బలగాలను నిర్మూలించాలి. వీటితోపాటుగా శత్రువుకు విప్లవోద్యమ సమాచారాన్ని అందించే ఇంటిలిజెన్స్/ఇన్‌ఫార్మర్ వ్యవస్థను వాడికి అన్ని విధాలా సహకరిస్తున్న మాజీలను ఎప్పటికప్పుడు దెబ్బతీయాలి. దానికోసం నిరంతరం రాజకీయ–సైనిక–నిర్మాణ కృషిని కొనసాగించాలి. వీటన్నింటి ద్వారా శత్రు కార్పెట్ సెక్యూరిటీని బలహీనపరచాలి.

ప్రజా పునాది, టెర్రయిన్ అనుకూలత, పీఎల్‌జీఏ ఫార్మేషన్ల స్థాయి ఆధారంగా దొరికిన అవకాశాల్ని మెరుగ్గా ఉపయోగించుకుంటూ చిన్న, మధ్య, పెద్దరకపు చర్యల ద్వారా సాయుధ శత్రువును వీలైనంత ఎక్కువ మందిని నిర్మూలించి ఆయుధాలు–మందుగుండు స్వాధీనం



ఢిల్లీ సమావేశం కార్యాచరణ పథకాన్ని (యాక్షన్ ప్లాన్‌ను) రూపొందించింది. ఇందులో భాగంగానే మావోయిస్టులకు నిధులు అందకుండా చేయడం; పట్టణ నెట్‌వర్క్ పేరుతో ప్రజాసంఘాల నాయకత్వంపై దేశద్రోహ నేరం కింద క్రిమినల్ కేసులు మోపి జైళ్లలో పెట్టడం; విప్లవోద్యమ ప్రభావిత ప్రాంతాల్లో మరింత ఎక్కువగా రోడ్లు, సెల్ టవర్లు నిర్మించడం; రోడ్ల నిర్మాణంలో స్థానిక యువతకే ప్రాధాన్యతనీయడం; సెల్ టవర్ల నిర్మాణంలో ప్రైవేట్ కంపెనీలకు ప్రాధాన్యతనీయడం; ప్రభుత్వాల నగదు బదిలీ పథకాలను మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల ప్రజలు, ఆదివాసీలు సులభంగా ఉపయోగించుకునేందుకు వీలుగా మరిన్ని బ్యాంకులు, ఏటీఎంలు, పోస్టాఫీసులు ఏర్పాటు చేయడం; 'ఏకలవ్య' నమూనాలో పాఠశాలలు ఏర్పాటు చేయడం; ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల్లో పారా మిలిటరి బలగాలను పెంచడం; దండకారణ్యంలోని మాడ్ ప్రాంతాన్ని దిగ్బంధించడానికి ఏడు బెటాలియన్లను కేటాయించడం వగైరాలతో కూడిన బహిరంగ (ఓవర్ట్) 'కార్యాచరణ పథకాన్ని' ఢిల్లీ సమావేశం రూపొందించింది. దీనిలో భాగంగానే అత్యంత రహస్యమైన (కోవర్ట్) ఫాసిస్టు అణచివేత చర్యలకు సంబంధించిన కార్యక్రమాలను కూడా రూపొందించింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా రూపొందించిన ఈ పథకంతోపాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని పథకాలు రూపొందించాయి. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం మాడ్‌లో ప్రజలకు నివాస భూములకు పట్టా కల్పించే మోసపూరిత పథకాల్ని ప్రకటించింది. ఒకేసారి 18వేల పోలీసులను భర్తీ చేసుకుని విప్లవోద్యమాన్ని తిరిగి తలెత్తకుండా చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం పోలీసు భర్తీని ప్రకటించింది. అది మావోయిస్టుల అణచివేతకు ఆరు బెటాలియన్ల పారామిలటరీ బలగాలను డిమాండ్ చేస్తున్నది. సెప్టెంబర్‌లో విశాఖ జిల్లా, సీలేరు ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టులను ఎన్‌కౌంటర్ పేరిట పొట్టన పెట్టుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మావోయిస్టు అణచివేతలో తాము కేంద్రం లాగే కఠినంగా వ్యవహరిస్తామని ఆచరణపూర్వకంగా తెలియజేసింది. బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాలలో సైతం తుపాకి రాజ్యమే అమలులో ఉంది. అలాగే మిగతా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విప్లవోద్యమ అణచివేతకు కేంద్రం రూపొందించిన 'సమాధాన్' దాడి పథకాన్ని అమలు చేయడం కోసం మరిన్ని స్థానిక పథకాల్ని రూపొందించాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన ఈ పథకాల సారాంశం రానున్న మూడేళ్ళ కాలంలో 'మావోయిస్టు రహిత ఫాసిస్టు భారతాన్ని' నిర్మించడమే. అంటే దేశంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాల దోపిడీ, పీడనలను సుస్థిరం చేయడమే, పీడిత ప్రజల నుండి ఆ వర్గాల దోపిడికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చేయడమే. మావోయిస్టు ఉద్యమ అణచివేత పేరుతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు రాజ్యాన్ని నెలకొల్పడానికి మరింత దూకుడుగా పూనుకుంటోంది. 'మావోయిస్టు రహిత నవ భారత' నిర్మాణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నల్లేరు మీద బండి నడక లాంటిదేమీ కాదు.

‘మావోయిస్టు రహిత భారతం’, బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు రాజ్య స్థాపన లక్ష్యాలు అశేష ప్రజా సామాన్య వర్గాలయిన కార్మిక, కర్షక, మధ్యతరగతి, చిన్న, మధ్య స్థాయి పెట్టుబడిదారుల ప్రయోజనాలకూ, పీడిత సాంఘిక సముదాయాలయిన–మహిళలు, దళితులు, ఆదివాసులు, మత మైనారిటీల ప్రయోజనాలకూ, పీడిత జాతుల ప్రయోజనాలకూ బద్ధ వ్యతిరేకం. అందుకే పీడిత వర్గాలు, పీడిత సాంఘిక సముదాయాలు, పీడిత జాతులు తమ ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక ప్రయోజనాల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న దేశద్రోహకర, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ పోరాటాలు మరింత తీవ్రతరమవుతాయి. ఈ స్థితిలో విశాల ప్రజానీకాన్ని సమీకరించి వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ, ప్రజా పునాదిని పెంచుకుని, పార్టీనీ, పీఎల్‌జీఏనూ పటిష్టవంతం చేసుకుంటూ గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం–తీవ్రతరం చేయడం ద్వారానే ‘సమాధాన్’ దాడిని ప్రతిభావంతంగా తిప్పికొట్టడంతో పాటుగా అంతిమంగా ఓడించగలుగుతాం. అందుకోసం రానున్న కాలంలో కింద పేర్కొంటున్న రాజకీయ, సైనిక, నిర్మాణ కర్తవ్యాల కోసం కృషి చేద్దాం.

మన పార్టీ 50వ వార్షికోత్సవాల సందర్భంగా మన కేంద్రకమిటీ యావత్తు పార్టీ ముందుంచిన పార్టీ సంఘటితీకరణకు (కన్సాలిడేషన్‌కు) మొదటి ప్రాధాన్యతనీయాలి.

దేశవ్యాప్తంగా ఉద్యమ ప్రాంతాలంతటా సామ్రాజ్యవాద వ్యతిరేక, బడా బూర్జువా వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాల్ని, సామాజిక ఉద్యమాలను తీవ్రతరం చేయాలి. ఉద్యమ ప్రాంతాల్లోని పట్టణ, మైదాన, అటవీ ప్రాంతాల్లో ప్రజల దైనందిన, మౌలిక సమస్యలపై పోరాటాలు చేపట్టాలి. ప్రజా పోరాటాలే/వర్గ పోరాటాలే నూతన శక్తుల సమీరణకు వనరు అనే అవగాహనతో ప్రజలు పోరాటాల్లో కదిలే చోటికి వృత్తి విప్లవకారులను, ఆర్గనైజర్లను పంపి నూతన పోరాట రంగాలను సృష్టించాలి. వృత్తి విప్లవకారులు, ఆర్గనైజర్లు ‘విత్తనాల్లాగా’ పని చేస్తూ ప్రజా పోరాటాల్లోని పురోగామి శక్తుల్లో నుండి వృత్తి విప్లవకారులను తయారు చేయాలి. పట్టణ, మైదాన ప్రాంతాల్లో కేవలం సాధారణ ప్రచార, ఆందోళనలకు పరిమితం కాకుండా మిలిటెంట్ పోరాటాలు నడుపుతూ నూతన శక్తులతో అత్యంత రహస్య పద్ధతుల్లో పార్టీని నిర్మించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. నూతన శక్తులతో నిర్మాణమయిన పార్టీ శక్తుల నుండే నూతన పార్టీ కమిటీలను నిర్మించాలి.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి రావడంతో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టుమూకల దౌర్జన్యాలకు అంతులేకుండా పోయింది. గోరక్షకుల పేరుతో దాడులు చేయడమే కాకుండా, జై శ్రీరాం నినాదంతో దేశవ్యాప్తంగా దళితులపై, ఆదివాసులపై, మతమైనారిటీలపై చేస్తున్న దాడులు, మహిళలపై అత్యాచారాలు పెచ్చరిల్లుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ దాడులు మరింత తీవ్రతరమవుతాయి. ఈ స్థితిలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా ఒకవైపు భావజాల, రాజకీయ రంగాల్లో దీర్ఘకాలిక పథకంతో, తగిన నిర్మాణాలను ఏర్పరచుకుని



పోరాడుతూనే మరోవైపు హిందూ ఫాసిస్టుల్ని తన్ని తరమండి, దేశాన్ని కాపాడండి (హిందూ ఫాసివాదియోంకో మార్ భగావో, దేశ్‌కో బచావో) అనే నినాదంతో మిలిటెంట్ ప్రతిఘటనా దాడులు చేసి బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు మూకల్ని తన్ని తరమాలి. ఈ మిలిటెంట్ ప్రతిఘటనా దాడులు పీడిత ప్రజల రక్షణకు మార్గంగానే కాకుండా దేశవ్యాప్త పార్టీ విస్తరణకు వనరుగా కూడా మారుతాయి.

బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు వ్యతిరేక పోరాటాన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక, దళారీ నిరంకుశ బూర్జువా వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటంలో విడదీయరానిభాగంగా నేటి ప్రధాన రాజకీయ కర్తవ్యంగా గుర్తించి మిలిటెంట్‌గా నడపాలి. ఉద్యమ ప్రాంతాల్లో బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు సంస్థల (ఆరెస్సెస్, బీజేపీ, ఏబీవీపీ, బీజెవైఎమ్, భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్, వగైరా) విస్తరణను అడ్డుకోవాలి. ఈ విస్తరణను అడ్డుకోవడానికి భావజాల, రాజకీయ రంగాల్లో దీర్ఘకాలిక పథకంతో కృషి చేయడానికి అవసరమైన పోరాట, నిర్మాణ రూపాల్ని ఎంచుకోవాలి. సంఘ్ పరివార్ భావజాలం పీడిత వర్గాలకూ, మహిళ, దళిత, ఆదివాసి, మత మైనారిటీలకు, ప్రజాస్వామ్యానికి ఎంతటి బద్ధ శత్రువో నిరంతరం వైవిధ్యభరితమైన రూపాల్లో విప్పిచెప్పేలా చట్టబద్ధ, బహిరంగ పోరాట, నిర్మాణ రూపాలను ఉపయోగించుకుంటూనే మరోవైపు మిలిటెంట్ ప్రజా ప్రతిఘటనా పోరాటాలు చేపట్టి దాని విస్తరణను అడ్డుకోవాలి. బ్రాహ్మణీయ హిందూ ఫాసిజానికి వ్యతిరేకంగా స్థానిక స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు విశాల ప్రాతిపదికన మిత్ర శక్తులతో ఐక్యం కావాలి. ఈ విషయంలో ఒంటెత్తుపోకడను జాప్యం లేకుండా అరికట్టాలి.

ఆయా ప్రాంతాల పీడిత ప్రజల పోరాట సంసిద్ధత ఆధారంగా ప్రజలను చట్టబద్ధ, చట్ట వ్యతిరేక; బహిరంగ–రహస్య పోరాట, నిర్మాణ రూపాల్లో కదిలించి సంఘటితం చేయాలి.

గత రెండు సంవత్సరాలుగా జూన్ మధ్య భాగం నుండి ఆగస్టు మధ్య భాగం వరకు శత్రువు చేసిన దాడుల్లో మన బలగాలు ఎక్కువగా నష్టపోయాయి. వర్షాకాలమనే పేరుతో ఈ పీరియడ్‌లో మన బలగాలు గెరిల్లాయుద్ధ నియమాల అమలులో యధాలాపంగా ఉంటున్నాయి. అలాగే మాస్‌వర్క్ పేరుతో ఎక్కువగా వికేంద్రీకరించబడి ఉంటున్నాయి. అందువల్ల ఈ కాలంలో మన బలగాల పని పద్ధతుల్లోని లోపాలను సరిదిద్దేలా నాయకత్వ శక్తులు సన్నిహితంగా ఉంటూ తగిన గైడెన్స్‌ను అందించాలి.

పైన పేర్కొన్నవిధంగా సామ్రాజ్యవాద వ్యతిరేక, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాల్లో విశాల ప్రజానీకాన్ని సమీకరించి, అందులో కదిలే క్రియాశీల, సమరశీల శక్తులను మన ప్రజా సంఘాల్లో, ఇతర నిర్మాణాల్లో సంఘటితం చేసుకుని, మన ప్రజా పునాదిని బలోపేతం చేసుకోవాలి. ఈ ప్రజా పునాది ఆధారంగా పార్టీని, పీఎల్‌జీఏను